## స్మార్టు రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్



**నంద్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల ఎన్టిఆర్ షాదీఖానానందు నిర్వహించిన కార్యక్రమంలో స్మార్టురేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రివర్యులు ఎన్.ఎండి.ఫరూక్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక కులమతాలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డునుస్కాన్‌చేయడం ద్వాా లబ్దిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరతాయన్నారు. దీంతో పంపిణీలో పారదర్శకత పెరుగుతుందన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాజాయింటు కలెక్టర్ విష్ణుచరణ్,నంద్యాల ఆర్డిఓ, మున్సిపల్ కమీషనర్, ప్రజాపంపిణీ అధికారులు, ప్రభుత్వఅధికారులు, సచివాలయసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింది.. ధరల తగ్గించండి

**: ప్రజలు ప్రయోజనం పొందాలిదుకాణదారులు పాత రేట్లకు అమ్మకూడదు – జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

జీఎస్టీ పన్నులు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ప్రజలు ఆ ప్రయోజనం పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విజ్ఞప్తి చేశారు. భగత్‌సింగ్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంపిణీ చేస్తూ, పన్నుల తగ్గింపు వల్ల లభించే ప్రయోజనాలను కలెక్టర్ ప్రజలకు వివరించారు. అనంతరం సి.క్యాంప్ రైతు బజార్‌లో కొనుగోలు దారులు, దుకాణదారులతో మాట్లాడుతూ, "నిత్యావసర సరుకులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, డైరీ బేకరీ ఉత్పత్తులు, స్టేషనరీ, బైక్‌లు, కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్నులు గణనీయంగా తగ్గాయి. దీంతో ప్రతి కుటుంబానికి నెలకు సుమారు వెయ్యి రూపాయల వరకు ఆదా అవుతుంది" అని తెలిపారు. షాపింగ్ సమయంలో వినియోగదారులు తప్పక వస్తువుల ధరలు, ఎంఆర్‌పీ గమనించాలని సూచించారు. పాత ధరలకు వస్తువులు విక్రయించే దుకాణదారులపై ప్రజలు నిలదీయాలని సూచిస్తూ, "జీఎస్టీ తగ్గింపును ఖచ్చితంగా అమలు చేయాలి" అని దుకాణదారులకు హెచ్చరిక జారీ చేశారు. అదేవిధంగా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, డీఆర్‌డిఏ పీడీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మీయతలకు ఆసరా.. దసరా..!

మనిషిలోని ఉండే కామ, క్రోధ, కోపతాపాల వంటి లక్షణాలను అదుపులో ఉంచుకోగలిగితే విజయం సాధించవచ్చునన్నది దసరా పండుగ ఉద్దేశ్యం.. చెడును వదిలి మంచి మార్గంలో నడుస్తూ మానవతా విలువలను కాపాడుతూ్త్రీలను గౌరవించేలా ఈ పండుగ సూచిస్తుంది.. ముఖ్యంగా ఆత్మీయతకు ఆసరాగా ఈ దసరా పండుగ నిలుస్తోంది..తెలుగునాట సంప్రదాయాలు బాటలు సరిచేసే పెద్ద పండుగ దసరా.. ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో అలరారే రోజు ఇది..ఊరేదైనా, ఉద్యోగమేదైనా సొంతగడ్డకు అరుదెంచే తరుణమిది.. గతంతో పోలిస్తే దసరా సంబరాలు కాస్తంగ తగ్గినా ఆ వాసన తరగనిదంటే చెప్పనలవికానిదే.. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ముఖ్య పండుగల్లో సింహ భాగంలో నిలిచే దసరా అంటేనే అంతులేని అనుభూతి పొందుతారు. మన పల్లెల్లో ఆ వాతావరణం అలా చెరగని ముద్ర వేసుకుంది. ఈ నాటికి ఊళ్లల్లో ప్రభలు, పిండివంటల సమాహారం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. పట్టణీకరణ విశృంఖలంగా రూపాంతరం చెందుతున్న ఈ కాలంలో మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండుగ జరుపుకునే తీరే వేరు. ఆ నవరాత్రులు మరవని అనుభూతులను ఇప్పటికీ పంచుతున్నాయి. రాష్ట్రాలు వేరైనా పండుగలు, దైవం అన్నది ఒక్కటే అనే రీతిలో మన ప్రాచీన కాలం నుంచు పండుగలకు అంత విశిష్టత ఉంది. పలు రాష్ట్రాల్లోనూ వారి వారి సంస్కృతులకు అనుగుణంగా దసరా జరుపుకుంటున్నా మన తెలుగు వాకిళ్లలోని తీపి ఇంకా మిగులుతూనే ఉంటుంది..అయితే ప్రతి చోట రావణ దహనం చేస్తారు. పిల్లలు పెద్దలు, మహిళలు కొత్త బట్టలు ధరిస్తారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి దర్శిస్తారు. జమ్మిని బంగారుగా భావిస్తూ అందరికీ పంచుతూ పాదాభిషేకం చేస్తూ పెద్దల ఆశీస్సులు తీసుకుంటారు..

"అయి గిరినందిని నందితమేదిని విశ్వవినోదిని నందిసుతే..
గిరివరవింధ్య శిరోధి నివాసిని విష్ణువిలాసిని జిష్ణుసుతే..
భగవతి హే శితి కంఠ కుటుంబిని భూరి కుటుంబిని భూరి కృతే..
జయ జయ హే మహిషాసుర మర్ధిని రమ్యక వర్ధిని శైలసుతే..
సురవర వర్షిణి దుర్ధరధర్షిణి దుర్ముఖమర్షిణి హర్షరతే..
త్రిభువన పోషిణి శంకర తోషిణి కిల్బిషమోషిణి ఘోష రతే..
దనుజ నిరోషిణి దితిసుతరోషిణి దుర్మదశోషిణి సింధు సుతే..
జయ జయ హే మహిషాసుర మర్ధిని రమ్యకవర్ధిని శైలసుతే"..



- మనిషిలోని దుర్గుణాలపై విజయం సాధించడమే.. విజయదశమి..
- నేడు విజయదశమి..(దసరా)

**కోసిగి, అక్టోబరు 1, ప్రభాతవార్త**

**చెడుపై విజయం:** మానవులు, దేవతలను ముప్పుతిప్పలు పెడుతున్న మహిషాసురుడు అనే రాక్షసుడిని రూపుమాపడానికి దుర్గాదేవి అవతరించిందని ప్రతీతి. దుర్గాదేవికి త్రి మూర్తులతో పాటు సకల దేవతలు ఆయుధాలను అందించారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో మహిషాసుర డితో యుద్ధం చేసింది..పదో రోజు మహిషాసురుడిని అంతమొ ందించి.. అందుకే దీనికి విజయదశమిగా పేరు వచ్చింది. యుద్ధం చేసిన తొమ్మిది రోజులను నవరాత్రులుగా వివిధ రూపాలలో అమ్మను కొలుస్తారు. పదోరోజున విజయోత్సవాన్ని జరుపుకుంటారు.. దీనినే విజయదశమి లేక దసరా అని పిలుస్తారు.

**జమ్మి ప్రత్యేకత:** ఈ దసరా రోజున ప్రతి ఒక్కరు జమ్మిఆకును తీసుకుని పెద్దలకు ఇచ్చి వారికి నమస్కారించి వారి చేత ఆశీర్వాదం తీసుకుంటారు.. దీనికి ఒక ప్రత్యేక ఇతిహాసం ఉంది..పాండవులు అజ్ఞాత వాసంలోకి వెళ్లేటప్పుడు వారి ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టారని పురాణాలు చెప్తున్నాయి..అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసుకుని విజయదశమి రోజున వారి ఆయుధాలను తిరిగి తీసుకుని పూజలు చేసి కౌరవులపై యుద్ధానికి వెళ్లారు..యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. ఈ విజయాన్ని చెడుపై మంచి సాధించిన విజయంగా భావిస్తారు..

**గుణం ఆయుధం:** మనలోని సద్గుణమే ఆయుధం.. ఆ సద్గుణానికి పదును పెట్టుకోవలసిన తరుణమే దసరా..అమ్మవారికి చేసే పూజల్లో ఆయుధ పూజని కూడా చేయడం సంప్రదాయం. ఆయుధమనగానే ఎవరినో వధించడానికో లేక మనని రక్షించుకోవడానికో సిద్దంగా ఉంచుకున్న ఓ పరికరం అని మనసులో ఆలోచన వస్తుంది..కానీ అమ్మ ధరించిన ఆయుధాల ఉద్దేశ్యం వేరు. వాటి అంతరార్థం వేరు. అమ్మవారి చేతిలో కనిపించే ప్రతి ఆయుధానికీ మనం చేయల్సిన పూజే ఆయుధ పూజ..

## పెన్షన్ల పంపిణీ..

**: భగత్ సింగ్ నగర్ లో పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్ సిరి**

**: జిల్లాలో 2,39, 256 మంది లబ్ధిదారులు**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ మాసానికి సంబంధించిన పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఈ నెలలో మొత్తం 2,39,256 మంది లబ్ధిదారులకు రూ.103.88 కోట్ల పెన్షన్లు పంపిణీ చేయబడుతున్నాయని వివరించారు. బుధవారం ఉదయం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ స్థానిక భగత్ సింగ్ నగర్లో పలు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధాప్య పెన్షన్, వితంతువు పెన్షన్, వైకల్య పెన్షన్ లబ్ధిదారులైన షేక్ మాబి, మోలా హుస్సేన్, లక్ష్మయ్య, హుస్సేన్ బి, మక్బూల్, ఆశీర్వాదమ్మ, పద్మావతి, పార్వతి, ఖాజా బి తదితరులకు పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను తెలుసుకుంటూ, పెన్షన్లు సమయానికి అందుతున్నాయా అని కలెక్టర్ విచారించారు. అలాగే కొత్తగా పెన్షన్ శాంక్షన్ చేయాలన్న వినతులను కూడా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

భారత ప్రధానమంత్రి నరేంద్రమోది ఉమ్మడి కర్నూలు జిల్లాకు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఎస్పీ నంద్యాల, కర్నూలు పట్టణాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానమంత్రి ముందుగా శ్రీశైలం లో మల్లన్న స్వామి దర్శనం చేసి, అనంతరం కర్నూలు పట్టణంలో జీఎస్టీ సంస్కరణలపై రోడ్ షోలో పాల్గొననున్నట్లు సమాచారం అందింది. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వాహనాల పార్కింగ్, హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రతా దళాల మోహరింపు, రాకపోకల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్నూలులోని ఎపిఎస్పీ 2వ బెటాలియన్, సిల్వర్ జూబ్లీ కళాశాల, గవర్నమెంట్ ఫర్ మెన్ కళాశాల బి క్యాంపు, నంద్యాల చెక్ పోస్టు, క్రిష్ణానగర్ హైవే, జోహారాపురం రోడ్డు, కర్నూలు పాతబస్తీ ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా పోలీసు అధికారులకు సమగ్ర సూచనలు ఇస్తూ, భద్రత విషయంలో ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ జె.బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, విక్రమసింహా, శేషయ్య, నాగరాజారావు, మన్సురుద్దీన్, శ్రీధర్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం సూపర్ జిఎస్‌టి

**– సూపర్‌సేవింగ్స్ అవగాహనర్యాలీని ప్రారంభించిన జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్**



**నంద్యాల అక్టోబరు 1, ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతుల కోసం సూపర్ జిఎస్‌టి –సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింటుకలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రైతుల పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరింత చేరువ కావడానికి కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ట్రాక్టర్, ట్రాక్టర్ పరికరాలు, వ్యవసాయ యంత్రపరికాలు,సూక్ష్మపోషకాలు, బయ ఫెస్టిసైడ్స్,స్ప్రింక్లర్లు,డ్రిప్ పరికరాలు, డిజిల్‌ఇంజన్లపై జిఎస్‌టిని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించిందన్నారు.రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని లాభపడాలని పిలుపునిచ్చారు. అనంతరం జాయింటు కలెక్టర్ ప్రారంభించిన అవగాహన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాగింది. ఈ ర్యాలీలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలపై జిఎస్‌టి తగ్గింపునకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయఅధికారి మద్దిలేటి,జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు, మండల వ్యవసాయాధికారి ప్రసాదరావులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రైతుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆధునిక యంత్ర పరికరాల వినియోగం పెరుగుతుందని, ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## బన్ని ఉత్సవం సంబరంగా.. జరుపుకోవాలి

**: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**



దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2వ తేదీ గురువారం రాత్రి దేవరగట్టులో ప్రతిష్టాత్మకంగా జరగనున్న శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాన్ని సంప్రదాయ సంబరంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బన్ని ఉత్సవం సందర్భంగా శాంతిభద్రతలు కాపాడడంలో ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. ఉత్సవాన్ని పర్యవేక్షిం చేందుకు 110 సీసీ కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా నిఘా చేపట్టామని చెప్పారు. అదనంగా, 20 పడకలతో తాత్కాలిక ఆసుపత్రి, 104 మరియు 108 అంబు లెన్స్ వాహనాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఉత్సవానికి సుమారు 1.5 లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని చెప్పారు. ఏవైనా అపశ్రుతులు జరగకుండా 200 మంది ట్రబుల్ మాంగర్స్ మరియు నాటుసారా వ్యాపారులను బైండోవర్ చేశామని, కార్డన్ సెర్చ్‌లలో 340 రింగుల గల కర్రలను సీజ్ చేశామని తెలిపారు. ఉత్సవ భద్రత కోసం 5 చెక్ పోస్టులు, 10 పికెట్లు ఏర్పాటు చేశామని, 2 అదనపు ఎస్పీలు, 7 మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో కలిపి మొత్తం 700 మంది పోలీసులను మోహరించామని తెలిపారు. గతంలో వ్యక్తిగత విభేదాలు, పాత కక్షలతో కొందరు ఉత్సవంలో కర్రలతో దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈసారి కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.ఉత్సవాన్ని హింసాత్మక ఘటనలకు వేదికగా మార్చకుండా, అందరూ కలిసి బన్ని ఉత్సవాన్ని సంప్రదాయ సంబరంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**: ఈ నెల 15 వరకు డీలర్ల ద్వారా, 16వ తేదీ నుండి సచివాలయ సిబ్బందిచే పంపిణీ**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

రేషన్ షాప్ డీలర్ల ద్వారా ఈ నెల 15వ తేదీ వరకు స్మార్ట్ రేషన్ కార్డులను పొందవచ్చని, 16వ తేదీ నుండి సచివాలయ సిబ్బంది ద్వారా కార్డుల పంపిణీ జరగనుందని జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య తెలిపారు. బుధవారం నగరంలోని బుధవార పేట ప్రాంతంలో రెండు ఎఫ్.పి.షాపులను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి రేషన్ సరుకుల పంపిణీని పరిశీలించారు. అనంతరం వినియోగ దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేషన్ షాప్ డీలర్లు వినియోగదారులకు సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని, ఎవరైనా డీలర్లు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



# విజయదశమి శుభాకాంక్షలు

**మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరూక్.. కలెక్టర్లు డా. సిరి, రాజకుమారి ఎస్పీలు విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ.జనార్దన్ రెడ్డి, ఎన్ ఎండి ఫారూఖ్, రెండు జిల్లాల కలెక్టర్లు డాక్టర్.సిరి, రాజకుమారి, ఎస్పీలు విక్రాంత్ పాటిల్ ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షలు తెలిపారు. విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## గుంతలమయంగా.. రహదారులు..!

- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణికులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



**రుద్రవరం, అక్టోబరు 1, ప్రభాతవార్త :**

రుద్రవరం మండల పరిధిలోని పేరూరు–యర్రగుంట్ల ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. పేరూరు నుంచి ఎర్రగుంట్ల గ్రామాల బిటిరోడ్డు మొత్తం శిథిలావస్థకు చేరి అడుగడుగునా భారీ గుంతలు పడ్డాయి. ఈ గుంతల్లో వర్షపునీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. పేరూరు నుంచి ఎర్రగుంట్లకు ఉండే మూడు కిలోమీటరు మేర అధ్వాన్నంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గుంతల్లో వర్షపునీరు నిల్వ ఉండటంతో ద్విచక్రవాహనదారులకు ఎక్కడ గుంత ఉందో ఎక్కడ రోడ్డు ఉందో తెలియక ప్రయాణాలు సాగిస్తూ గుంతల్లో అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. అడుగడుగునా గుంతలు ఉండటంతో ప్రజలు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ రోడ్లపై ఎలా ప్రయాణించాలని పాలకులను ప్రశ్నిస్తున్నారు. పేరూరు నుంచి బి.నాగిరెడ్డిపల్లె గ్రామానికి కూడ రహదారి మొత్తం గుంతలమయంగా మారింది. రహదారులకు మరమ్మత్తులు చేయక పోవడంతో ఈ రోడ్డుపై తిరిగే ఆటో, ద్విచక్రవాహనాలు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామాల పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు సవతి ప్రేమ చూపిస్తున్నారనే అభిప్రాయాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. రహదారులు మొత్తం గుంతలమయం కావడంతో ప్రయాణిలకు ఈ రహదారులు నరకానికి ప్రయాణం చేసినట్లుగానే ఉన్నాయి. ద్విచక్రవాహనదారులు, ప్రయాణికులు, విద్యార్థినీ విద్యార్థులకు వర్షాకాలంలో ప్రయాణ సమస్య మరింత తీవ్రంగా ఉందని, అధికారులు, పాలకులు స్పందించి రహదారుల మరమ్మత్తులకు నిధులు మంజూరుచేసి పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని పేరూరు గ్రామస్తులు కోరుతున్నారు.






# పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థికప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– టిడిపి మండల అధ్యక్షుడు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి**



**బండిఆత్మకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** పేద మధ్యతరగతి కటుంబాల ఆర్థిక ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టీడీపీ అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దదేవులాపురం గ్రామంలో బుధవారం సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల అధ్యక్షునికి గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర ్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు జిఎస్టీ సంస్కరణలతో లబ్దిచేకూరుతుందన్నారు. రోజువారి కిరాణం సరుకులు, నిత్యావసర సరుకులు, ఆరోగ్యప్రమాద భీమా, మెడిసిన్స్‌పై 0 జిఎస్టీ, దుస్తులు, పాదరక్షలు, స్టేషనరిపై 12 శాతం జిఎస్టీ, కారు, టివి, ఫ్రీజ్, ఏసీ ఎలక్ట్రానిక్ వస్తువులపై 10 జిఎస్టి తగ్గించి పేద మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటికి అమలుచేస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు, మెగా డీఎస్సీ ఇలా ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నేరవేరుస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ప్రగతి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరం అని శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ది చెందాలంటే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నాయకత్వం ఉండాలన్నారు. యువత ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలన్నారు. అనంతరం సూపర్ జిఎస్టి, సూపర్ సెవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కలిగే విధంగా ర్యాలీ నిర్వహించారు. ముందుగా మండలంలోని సంతజూటూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, స్మార్ట్‌రేషన్‌కార్డులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కొరకంటి శంకర్, మాజీ ఎంపిటిసి నారాయణ, కంచర్ల జయన్న,కంచర్ల మోహన్, మద్దినేని శివుడు, లింగారెడ్డి, వుశేన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సాయిబాబా రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, చింతా నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి, జనసేన నాయకులు శేఖర్, పొదుపు లక్ష్మి మహిళా సంఘాలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్నషిప్ వృత్తి విద్య శిక్షణ

**అవుకు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



అవుకు మోడల్ స్కూల్‌లోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దసరా సెలవులలో ఇంటర్నషిప్ చేసినట్లు ప్రిన్సిపాల్ హేమిమా తెలిపారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఉన్న విద్యార్థులు దసరా సెలవుల్లో సబ్‌స్టేషన్ మరియు వివిధ ఎలక్ట్రానిక్ షాపుల్లో ఇంటర్నషిప్ కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎలక్ట్రానిక్స్ ఒకేషనల్ ట్రైనర్ నరేంద్ర పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపేపై అవగాహన

**తుగ్గలి, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో జీఎస్టీ తగ్గింపుపై రైతులకు రైతు సేవా కేంద్రం ఆధ్వ ర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాలల్గొన్న పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు మాట్లాడుతు జీఎస్టీ ధరలపై వ్యత్యాసం చూపిస్తూ రైతులకు వివరించారు. గతంలో వ్యవసాయ ట్రాక్టర్లు 12 శాతం జీఎస్టీతో కొనేవారని నేడు దాదాపు ఏడు శాతం తగ్గిందని, ట్రాక్టర్ పరికరాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ స్పింకర్లు వ్యవసాయ సామాగ్రిపై భారీగా రేట్లు తగ్గాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లోకేష్, పంచాయితీ కార్యదర్శి పులిశేఖర్, పశు సంవర్ధకశాఖ వంశీకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– తెదేపా అవిర్భావం నుంచి పార్టీ యందు కొనసాగుతున్న గుర్తింపు ఇవ్వలేదని ఓ సీనియర్ నాయకుడు**

**వెలుగోడు, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్రం ఎంతో ప్రతీష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలో ఖుద్దూస్ చౌకదుకాణంలో తహసీల్దారు శ్రీనివాస గౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు. అయన మాట్టాడుతూ చౌక దుకణాలలో ఈ స్మార్ట్ కార్డు ద్వారా లబ్దిదారులు నిత్యావసర వస్తువులను తీసుకోవచ్చన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వారి సంబందించిన చౌక దుకాణాల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఇది ఇలా ఉండగా తెదేపా సీనియర్ నాయకులు ఒక్కరు సమావేశం జరుగుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి పార్టీ యందు కొనసాగుతూ సీనియర్ నాయకుడిగా అవార్డు పొందిన నన్ను స్థానికంగా గుర్తింపు ఇవ్వక పోవడంపై అయన మండిపడ్డారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూపర్ జీఎస్‌టీ సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. . ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మండ్ల శంకర్‌రెడ్డి, తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, అమీర్ హంజా, ఖలీల్, భాజపా రాజశేఖర్‌రెడ్డి, జనసేన షాలు బాషా, హిదయాత్ , ఇంతియాజ్,రైతు సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ, రమణ,ఎల్లాల కృష్ణుడు, పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు

**ఆస్పరి, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



టిడిపిలో కష్టపడి పని చేసిన వారికే గుర్తింపుతో పదవులు కల్పిస్తారని ఆలూరు టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో వారు లబ్దిదారులకు పించన్లను పంపిణి కార్యక్రమంలో మాజీ ఎంపిపి రత్నమ్మ, కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు వారికి పూలమాలలతో బాణా సంచాకాల్చి ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ బరోసా పెన్స్‌లను వృద్దులకు, వికలాంగులకు ఇంటింటికి వెళ్ళి పించన్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానను అస్తవ్యస్తం చేసి వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే రాష్ట్రానికి చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్‌కళ్యాణ్ మేధ శక్తితో పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. జీఎస్టీ గురించి వివరించారు. టిడిపి కన్వీనర్ పరమారెడ్డి, బిజెపి తాలుకా కన్వీనర్ అరవింద్, యాగంటి కృష్ణ, ఎస్.తిమ్మన్న, సంజన్న, రఘుయాదవ్, బత్తిన జీవన్‌కుమార్,సర్పంచ్ అంజనయ్య, ఎంపిటీసీలు నరసప్ప, రహంతుల్లా, నాయకులు హనుమంత్‌రెడ్డి,రవిరెడ్డి, సోమలింగ, వరదరాజులు, తిమ్మప్ప, మల్లికార్జున, సాలేసాహెబ్, గోవిందు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు సంజప్ప, పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**ఆళ్లగడ్డ, అక్టోబరు 1, ప్రభాతవార్త:**



ప్రస్తుతం మహిళల్లో వస్తున్న ఆరోగ్యసమస్యలపై వ్యాధులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని కమ్యూనిటి హెల్త్ అఫీసర్ సుగుణ తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండల అహోబిల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని బాచేపల్లె, జి జంబులదిన్నె, ఆర్ కృష్ణాపురం, మిట్టపల్లె, ఓబుంపల్లె హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లలో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ సచివాలయ ఆరోగ్యకార్యదర్శులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సంయుక్తంగా స్వస్త్ నారీ స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర ్భంగా హెల్త్ అఫీసర్ సుగుణ మాట్లాడుతూ అడవారిలో వచ్చే రొమ్ముక్యాన్సర్, గర్భాశయ, ముఖ క్యాన్సర్ అనుమానిత లక్షణాల గురించి అలాగే మధుమేహం, రక్తపోటు నివారణ నియంత్రణ చర్యల గురించి అవగాహన కలిగి వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్సలు పొందాలన్నారు. అనంతరం డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ మాట్లాడారు. మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పద్మజ, అశోక్, మహాబూబ్ బాష, సుశీల, ఆరోగ్యకార్యకర్తలు రామరావు, హేమలత, వెంకటమ్మ స్వర్ణలత, రాణి, వెంకటరమణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ తీరును అడ్డుకుందాం

**ఆదోనిలీగల్, అక్టోబరు 1, ప్రభాతవార్త ;**



ఆదోని అభివృద్ధికి తలమానికమైన మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేటీకరణ చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్అమ్మద్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. భవిష్యత్‌లో అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తామన్నారు. గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆదోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్వహణను ప్రైవేట్‌కు అప్పగించడం తగదన్నారు. ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను పూర్తి చేసి ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో పెదద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ నాయకులు సద్దాంహుసేన్, లింగన్న, అఖఖడ, వీరేష , తిక్కప్ప, శ్రీనాథ్ అరుణ్, రాజు, సంజయ్ పాల్గొన్నారు.

## జిఎస్టీ అమలుపై పరిశీలన

**– బచ్చు శరత్ చంద్రకుమార్**

**బనగానపల్లె, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలం సేవా పక్వాడ్ ఇంచార్జీ బచ్చు శరత్ చంద్రకుమార్ అధ ్వర్యంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అద్యక్షులు, జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచన మేరకు గ్రామస్థాయిలో తగ్గించిన జిఎస్టీ విధి విధానాలపై ప్రజలకు అవగాహన బుధవారం కల్పించారు. అలాగే వ్యాపారులకు కూడ తగ్గ ్గించిన జిఎస్టీని తప్పనిసరిగా అమలుచేయాలని తెలిపారు. జిఎస్టి తగ్గింపు ప్రతిఫలాలు ప్రతి వినియోగదారునికి అందాలని బచ్చుశరత్ చంద్రకుమార్ తెలిపారు. బిజెపి బనగానపల్లె మండల అధ్యక్షులు యాదగిరి, హరికృష్ణగౌడ్, రాజేష్‌కుమార్, నాయక్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

**కర్నూలు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ.సిరి మరియు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదేశాల మేరకు కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణ కల్లూరు మండల ఎంపీడీవో జి. నాగ శేషాచల రెడ్డి ఆధ్వర్యంలోని తడకనపల్లె సచివాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు, ప్రజలకు జీఎస్టీ (పన్ను తగ్గింపు) ఏ ఏ వస్తువులపై ప్రభుత్వం ఎంత మేరకు తగ్గింపు చేసింది అనే వాటిపై వివరించారు. ఎవరైనా వస్తువులను కొనేటప్పుడు పన్ను తగ్గింపును అడిగి మరీ తీసుకోవాలని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో నగేష్, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, తడకనపల్లె గ్రామ సర్పంచ్ సహేరాబి, డిఆర్డిఏ ఎస్ హెచ్ జి గ్రూప్ ఏ.పీ.ఎం. పుష్పావతి, మండల సమాఖ్య లీడర్ జుబేదాబి అధికారులు, రైతులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలపై ఏడు శాతం తగ్గింపు

**పత్తికొండ,అక్టోబరు 1,ప్రభాతవార్త:**



వ్యవసాయ యంత్ర పరికరాలపై ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించిందని ఏవో తెలిపారు. బుధవారం మండల పరిధిలోని జూటూరు, చిన్నహుల్తీ గ్రామాలలో జీఎస్టీపై రైతులకు, ప్రజలకు అవగాహన సదస్సు ఏవో వెంకటరాముడు అధ్యక్షతన జరిగింది." ముఖ్య అతిథిగా పత్తికొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.మోహన విజయకుమార్ హాజరయ్యారు. రైతులకు మరియు ప్రజలకు జిఎస్టీలో ఉన్నటు వంటి నాలుగు స్లాబ్‌లను 5, 12,18,28 శాతం కేంద్ర ప్రభుత్వం గత నెల 22 నుండి అమ్మలులోకి తీసుకువచ్చిందని, ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్.లావణ్య, ఆదోని సేల్స్‌ట్యాక్స్ డిపార్టమెంట: జూనియర్ అసిస్టెంట్, టి.సందీప్, ఎంఐఎం ఖాజ హుస్సేన్,పంచాయితీ సెక్రటరీ చిన్నఉల్లి రవికుమార్,ఏఈఓ రియాజ్‌బాషా, ఎంకె శ్రీనాథ్, ఆర్ఎస్‌కె సిబ్బంది పరమేష్‌నాయక్, రంగాచారి, ప్రియాంక, మాబున్నీ, గ్రామల రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శకంగా రేషన్ సేవలు

**కొత్తపల్లె, అక్టోబర్ 1,ప్రభాతవార్త:**



ప్రజలకు పారదర్శకంగా రేషన్‌సేవలు అందించడానికి క్యూఆర్‌కోడ్ అధారిత స్మార్ట్ రేషన్‌కార్డులు కూటమి ప్రభుత్వం పంపిణి చేస్తుందని టీడీపీ మండల కనీ ్వనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అదేశాల మేరకు మండల పరిధిలోని లింగాపురం, నందికుంట గ్రామాల్లో తహశీల్దార్ ఉమా రాణి అధ్వర్యంలో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణి చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పాతరేషన్‌కార్డులను తొలగించి వాటిస్థానంలో కొత్తరేషన్ స్మార్ట్ కార్డులు ప్రభుత్వం పంపిణిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం సాంకేతిక వినియోగంతో స్మార్ట్‌రేషన్‌కార్డులు తయారుచేశారన్నారు. ఈపథకం ద్వారా రేషన్‌సరఫరా మరింత సులభంగా పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపి నాయకులు జహరుల్లా, రాధకృష్ణారెడ్డి, మారెన్న, శేఖర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకై దరఖాస్తులు చేసుకోవాలి

**– హొళగుంద ఎంపీడీఓ విజయలలిత**

**ఆలూరు, అక్టోబరు01, ప్రభాతవార్త;**

సీనియర్ సిటీజన్లు, 60 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ తమ గ్రామ సచివాలయాల్లో సీనియర్ సిటీజన్ కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని హొళగుంద ఎంపీడీఓ విజయలలిత తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ పాస్‌పోర్టు సైజ్ ఫోటో, బ్లడ్ గ్రూపు, ఫోన్‌తో, ఆధార్‌కార్డును సచివాలయాల వద్దకు తీసుకెళితే సంబంధిత శాఖ ఉద్యోగి ఆన్‌లైన్‌లో పూరించడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో పూరించిన అనంతరం రూ.40 రుసుం చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మహిషాసురమర్ధినిగా దర్శనమిచ్చిన పెద్దమ్మ అవ్వ

**ఆస్పరి,అక్టోబరు 1,ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఆస్పరి సమీప రామతీర్థ క్షేత్రంలో వెలసిన వేదమాత గాయత్రి దేవి, మహిషాసురమర్ధినిగా, స్తానిక శ్రీవాసవి మాత మహిషాసురమర్ధినిగా, మండల పరిలోని జొన్నగిరి గ్రామంలో వెలసిన పెద్దమ్మ అవ్వ మహిషాసురమర్ధినిగా ప్రత్యేక అలంకరణలో నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా 10వ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సంధర్భంగా ఆలయాలలో అర్చకులు రూపమోహన్‌శర్మ, మల్లప్పఆచారి, సతీష్‌ఆచారి, మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలి

**కర్నూలు డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట వైద్యుల ఆందోళన**

కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ కేర్ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు కర్నూలు పిహెచ్సీ వైద్యులు కర్నూలు డిఎం హెచ్ఓ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రఘురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజయ భాస్కర్, ట్రెజరర్ డాక్టర్ రవళి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చే వరకు పోరాటం కొన సాగుతుందని స్పష్టం చేశారు. రేపటి నుండి విజయవాడలో రాష్ట్ర స్థాయి ఆందోళనలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.పీ.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్స్ గా తాము చాలా అన్యాయంకి గురవు తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. జిఓ నెంబర్ 99ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. డిపార్ట్మెంట్లో క్లినికల్ 30 శాతం నాన్ క్లినికల్ 50 శాతం ఇన్సర్వీస్ సీట్లు కల్పించాలని కోరారు. అలాగే ట్రైబల్ పీహెచ్సిలలో పనిచేస్తున్న వైద్యులకి 30శాతం బేసిక్ పే ట్రైబల్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. టైమ్ బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వాలని, 2020 బ్యాచ్ కి నోషనల్ ఇన్ మెంట్ కల్పించాలని, చంద్రన్న సంచార చికిత్స అలవెన్స్ 4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.




## మహిషాసురమర్ధిని దేవిగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి

**నందికొట్కూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



శ్రీశ్రీ చక్ర సహిత వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండే అమ్మవారికి విశేష అభిషేకం పంచామృతాలతో , పంచ,ద్రావ్యాలతో, పూలజు చేశారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బనగానపల్లె పట్టణ వైఎస్సాసీపీ అధ్యక్షులుగా అబ్దుల్ ఫైజ్

**బనగానపల్లె, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా అబ్దుల్ ఫైజ్‌ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం నియమించారు. తన మీద నమ్మకంతో బనగానపల్లె పట్టణ అధ్యక్షులుగా పదవి అందించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు తనకు అందించిన పదవికి న్యాయం చేస్తాని అబ్దుల్ ఫైజ్ తెలిపారు.

## వెల్దుర్తిలో ఆయుధపూజలు

**వెల్దుర్తి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



వెల్దుర్తి మండలంలో బుధవారం మహార్నవమి సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో, పరిశ్రమలలో ఆయుధ పూజలు చేశారు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో, సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వెల్దుర్తి ఎస్సై జి.అశోక్, ట్రైనీ ఎస్సై వి.విద్యశ్రీ,పోలీస్‌సిబ్బందితో ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.వెల్దుర్తి సిహెచ్‌సిలో సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి, వైద్యులు డాక్టర్.భానుమంజీరా, డాక్టర్.ఏ.సోమ శంకర్‌వరప్రసాద్, డాక్టర్.సాహిత్యజయరాం, వైద్యసిబ్బంది సైతం ఆయుధపూజలు చేశారు.

**– శ్రీ మహిషాసుర మర్దినిదేవి(మహార్నవమి) అలంకారంలో అమ్మవారు :**

స్థానిక అమ్మవారిశాలలో బుధవారం శ్రీ మహిషాసుర మర్దినిదేవి(మహార్నవమి) అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.మాడిశెట్టి లక్ష్మీదేవి కుమారులు మాడిశెట్టి రాఘవేంద్ర కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,ఆర్యవైశ్యసంఘం జిల్లా నాయకులు తిరివీధి రమేష్(టివిఎస్), డాక్టర్.రాంప్రసాద్, ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఓంగోలుసాయిప్రసాద్,కార్యవర్గసభ్యులు ఏ.క్రిష్ణకిరణ్, ఏ.కళ్యాణ్, వేములశేషు, ఓ.శ్రీధర్,సంపత్,సి.కార్తీక్,కొట్రాకాంత్ పాల్గొన్నారు.

## యాదరాళ్ల ప్రత్యేక పారిశుధ్ద్యపనులను పరిశీలించిన డిపిఓ

**వెల్దుర్తి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని యాదరాళ్ల గ్రామంలో బుధవారం కర్నూలు జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ ఉత్తర్వుల మేరకు ప్రత్యేక పారిశుద్ద్యపనులను ఇంచార్జ్ ఇఓ లక్ష్మీనాథ్ పర్యవేక్షణలో చేపట్టారు. డిపిఓ భాస్కర్ ఆ గ్రామానికి వెళ్లి పారిశుద్ద్యపనులను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ ఫక్కీరమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని త్రాగునీటి ట్యాంకులను,మురికి కాల్వలను శుభ్రం చేయించారు.గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలన్నారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదన్నారు.తడిచెత్త,పొడిచెత్తను వేరు వేరుగా ఉంచాలని,గ్రామపంచాయతీ కార్మికులు తోపుడుబండ్లతో వచ్చిన సమయంలో అందులో వేయాలన్నారు.ఇటీవల కురిసన వర్షాలకు మురికినీరు నిల్వఉంటుందని,ఆ నిల్వ ఉండకుండా జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.త్రాగునీటిని కాచి చల్లార్చి త్రాగాలన్నారు. చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఇఓఆర్డీ రవికిశోర్,ఇంచార్జ్ ఇఓ లక్ష్మీనాథ్ ,గ్రామపెద్దలు క్రిష్ణారెడ్డి,ఆనంద్,సుధాకర్ పాల్గొన్నారు.

## ఎల్ఐసి అభివృద్ధికి కృషి చేస్తూ పాలసిదారులకు విశేష సేవలు

**: లియాఫి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు : లియాఫి ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిబాబ**

**ఆత్మకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



లియాఫి ఎల్ఐసి అభివృద్ధికి కృషి చేస్తూ పాలసిదారులకు విశేష సేవలు అందిస్తుందని ఎల్ఐసి మేనేజర్ పాండురంగ నాయక్, లియాఫి ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిబాబలు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయ ఆవరణంలో లియాఫి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను లియాఫి ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిబాబ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ అభివృద్ధికి ఎల్ఐసి ఏజెంట్స్ కీలకపాత్ర అన్నారు. 1964లో ఎల్ఐసి సంస్థలో ఏర్పాటై అక్టోబర్ 2వతేది లియాఫి ఆవిర్భావము నుండి ఏజెంట్ను సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. లియాఫి ఆధ్వర్యంలో పోరాటాల ఫలితంగా ఏజెంట్సు, మెడిక్లైమ్, గ్రూపు ఇన్సురేన్సు సాధించడం జరిగిందన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విజయ్‌కుమార్, రవికుమార్, డిఓ సంఘం నాయకులు జగనాధరాజు, జోనల్ లీడరు కరీమ్, ట్రెజరి రాంబాబు, డివిజనల్ లీడరు నాగిరెడ్డి, కలిముల్లా, రహంతుల్లా, ప్రసాద్‌రెడ్డి, రమేష్, వెంకటరమణ, మల్లికార్జున, ఏజెంట్లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వుల ధిక్కారణ-తాత్కాలిక షెడ్డు తొలగింపు

**చాగలమర్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



మండలంలోని చింతలచెరువు గ్రామంలోని 6సెంట్ల స్థలంలో ఉన్న షెడ్డు వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో,ఈ స్థలానికి సంబంధించి ఎలాంటి నిర్మాణాలు చేపట్ట కుండ ఆషెడ్డును తొలగించకుండ తహశీల్దారు ఇచ్చిన అసైన్‌మెంట్ 425 నెంబరు పరిగణలోనికి తీసుకుని ఆళ్లగడ్డ కోర్టు ఉత్తర్వుల మేరకు ఇంజెక్షన్ ఆర్డరు ఇచ్చి ఉన్నారని, కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి చాగలమర్రి మండలపరిషత్ ఇంచార్జిఎంపిడిఓ తాహిరాహుసేన్, పంచాయతీ కార్యదర్శి ఆవాసం ఉన్నషెడ్డును తొలగించారని బాధితుడు నేరేళ్లదాసు బుధవారం ఆరోపించారు. ఈ స్థలం తన తల్లినుంచి తనకు దానంగా సంక్రమించిందని వైకాపా జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన గాబ్రియల్ ఈ స్థలం తనదని తన కుటుంబసభ్యులపై దాడి చేశారన్నారు.చాగలమర్రి పోలీస్‌స్టేషన్లో అప్పట్లో ఫిర్యాదు చేయగా అతనిపై 2023లో కేసు నమోదై కోర్టులో కొనసాగుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే నాకు కూడఉందని పిజి ఆర్ఎస్‌లో నంద్యాల జిల్లా కలెక్టరుకు గాబ్రియల్ ఫిర్యాదు చేయగా స్థానిక అధికారులు తాత్కాలిక షెడ్డును అన్యాయంగా తొలగించారని బాధితుడు నేరేళ్లదాసు తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలమేరకు తాత్కాలిక చిన్న షెడ్డును తీయించాం:ఇంచార్జి ఎంపిడిఓ తాహిరాహుసేన్:కలెక్టర్ ఆదేశాలమేరకే ఉన్న తాత్కాలిక షెడ్డును తొలగించాం: ఇంచార్జి ఎంపిడో తాహిరాహుసేన్: మండలంలోని చింతలచెరువు గ్రామంలోని గాబ్రియేలుకు చెందిన స్థలంలో ఇంటి ప్రక్కన నివాసమున్న నెరేళ్లదాసు అనే వ్యక్తి అక్రమించి షెడ్డునిర్మాణం చేపట్టాడని పిజిఆర్ఎస్‌లో కలెక్టరుకు ఫిర్యాదు చేయగా, సమస్యను పరిష్కరించవలసిందిగా కలెక్టరు నుంచి ఆదేశాలు రావడంతో వారి ఆదేశాలమేరకు చింతలచెరువు గ్రామంలోని గాబ్రియల్ స్థలంలో ఉన్న చిన్న రేకుల షెడ్డును ఆక్రమించిన దాసు కుటుంబసభ్యులతో వాటిని తొలగించామని తాహిరాహుసేన్ వివరణ ఇచ్చారు.


## నూతన తహశీల్దారుగా ధోని ఆల్‌ఫ్రెడ్

**రుద్రవరం, అక్టోబరు 1,ప్రభాతవార్త :**

రుద్రవరం మండల నూతన తహశీల్దారుగా నియమింపబడిన ధోని ఆల్‌ఫ్రెడ్ బుధవారం ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## కౌతాళంలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

**కౌతాళం, అక్టోబరు01, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన కౌతాళంలోని ఆర్ఎస్‌కే-1లో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి ఏసీటీఓ నాయక్, కౌతాళం ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, కోదాడ ఏఓ పాల్గొని రైతులకు వ్యవసాయ పరికరాలు, పనిముట్లు యంత్రాలు వాటి యొక్క పూర్వపు ధరలు, ప్రస్తుత ధరలు తగ్గింపు పై అధికారులు ప్రజలకు, రైతులకు తెలియజేశారు. వ్యవసాయంలో రైతులకు ఏవిదంగా ఉపయోగ పడుతుందో కూడా తెలియజేశారు. జీఎస్టీ తగ్గింపుతో అన్నివర్గాల ప్రజలకు లాభదాయకంగా ఉంటుందన్నారు. వ్యవసాయ పరికరాల్లో తగ్గిన జీఎస్టీ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలు శిక్ష..

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి :**



వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలు శిక్ష తప్పదని జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకటశేషాద్రి బుధవారం జరిగిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మాట్లడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపబడుతున్న దని తెలిపారు. మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, నడివయస్సు, వృద్ధాప్యం అనే దశలు సహజమైన పరిణామాలు. ప్రతి వ్యక్తి చివరి శ్వాస వరకు సుఖశాంతులతో జీవించాలని కోరుకోవడం సహజమే. అది కేవలం ఆశ కాదు, మానవునికి కలిగిన ప్రాథమిక హక్కు కూడా. కుటుంబాన్ని నిలబెట్టడం, సమాజాన్ని అభివృద్ధి పరచడం కోసం కష్టపడి శ్రమించిన వృద్ధులు, వృద్ధాప్యంలో తగిన ఆదరణ, గౌరవం, భద్రత సమాజం నుండి పొందుతున్నారా.? అనే ప్రశ్న మనల్ని మనం వేసుకోవాల్సిన అవసరం ఉందనీ తెలిపారు. బాల్యంలో తల్లిదండ్రుల సంరక్షణలో, యవ్వనంలో సమాజపు నియమ నిబంధనల్లో, నడివయస్సులో కుటుంబ బాధ్యతలలో నలిగిన వ్యక్తికి వృద్ధాప్యం అనేది తన కోసం జీవించే ప్రకృతి ప్రసాదించిన అపూర్వ వరం. ఈ దశలో ఆ వ్యక్తి అనుభవం, జ్ఞానం, విలువలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు కావాలి. అదే వృద్ధుల అసలు బాధ్యత, సమాజానికి వారి శ్రేష్ఠమైన కానుక. **వృద్ధులకు అవసరమైన కనీస అవసరాలు;** ఆర్థిక భద్రత ఆరోగ్య సంరక్షణ సమతుల్య ఆహారం ఒత్తిడి లేని జీవన విధానం సురక్షితమైన నివాస వాతావరణం కానీ వాస్తవ పరిస్థితులు చూసి నట్లయితే, వృద్ధాప్యం అనేక మందికి ఒక శాపం లాగా మారింది. అసంఘటిత రంగంలో పని చేసిన వృద్ధులు వృద్ధాప్యంలో శరీర శక్తి తగ్గిపోవడంతో పాటు ఆర్థిక వనరులు లేక ఆకలితో అలమటిస్తున్నారు. ఆర్థికంగా స్థిరమైన వారు కూడా కుటుంబ నిర్లక్ష్యం, పిల్లల నిరాదరణ, ఆస్తుల కోసం వేధింపులు, శారీరక బలహీనతను ఆసరాగా చేసుకున్న దాడులు వంటి బాధాకర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అయితే వృద్ధులను ఆదుకోవడానికి అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు ఉన్నాయని తెలిపారు. జాతీయ వృద్ధుల పాలసీ (1999) ప్రకారం వృద్ధులకు సాధికారత కల్పించడం ప్రధాన లక్ష్యం. అసంఘటిత రంగంలో పనిచేసిన వారికి పెన్షన్ ఫండ్ ఏర్పాటు. ప్రతి మూడు జిల్లాలకు వృద్ధుల గృహాలు/సంరక్షణ కేంద్రాలు. ప్రయాణ ఛార్జీలలో మినహాయింపు, పన్ను రాయితీలు. ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలసి దారిద్ర్య రేఖ కింద ఉన్న వృద్ధులకు నెల వారి పెన్షన్లు ఇస్తూ ఆర్థిక సాయం అందిస్తున్నాయి. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ చట్టం (2007) ప్రకారం వృద్ధులకు నెలవారీ జీవన భృతి కల్పించే అధికారం. వారి పోషణ విస్మరించిన వారిపై జరిమానా, జైలుశిక్ష కలవని తెలిపారు. వృద్ధుల ఆస్తి మీద హక్కు తీసుకుని తరువాత వారిని నిర్లక్ష్యం చేసిన వారసులకి ఆ ఆస్తి మీద హక్కు రద్దు చేసే అధికారం కలదని తెలిపారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ - సెక్షన్ 125 క్రిం ద తల్లిదండ్రులు కోర్టులో కేసు వేసి పిల్లల నుండి జీవనభృతి పొందే అవకాశం కలదని తెలిపారు. చట్టాలు, పథకాలు ఉన్నంత మాత్రాన వృద్ధుల సమస్యలు తీరవు. మానవత్వం, ఆప్యాయత, గౌరవం వృద్ధులకు అత్యంత అవసరమైనవి. కుటుంబం కోసం జీవితాన్ని అర్పించిన వారు, సమాజానికి తమ వంతు సాయం చేయాలని ఇంకా తపనపడే వారు మన నుండి కోరుకునేది కేవలం కాసింత ఆదరణ, సానుభూతి మాత్రమే నని తెలిపారు. జిల్లా న్యాయ సేవాది కార సంస్థ వృద్ధుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడుతుందని తెలిపారు చట్టపరమైన సమస్యలు ఉంటే న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించి ఉచితంగా న్యాయాన్ని పొందవచ్చునని తెలిపారు. వృద్ధులకు ఎవరికైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న వృద్ధాశ్రమాలు నిరంతరం పర్యవేక్షిస్తూ వృద్ధుల సంక్షేమం కోసం అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన మండల కన్వీనర్

**గడివేముల, అక్టోబరు 1, ప్రభాతవార్త;**



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు మండలకేంద్రమైన గడివేములలోని మండల కన్వీనర్ మరియు పీఏసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బుధవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీనే లబ్ధిదారులకు పింఛన్లను అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు అందుతాయన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, టీడీపీ నాయకులు దేశం నరేంద్రరెడ్డి, దుబ్బ శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, బి.సుబ్బారెడ్డి, వలి, సిబ్బంది మౌలాలి, మహిళా పోలీస్ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## పంట నష్టంను అంచనా వేసి.. నష్టపరిహారం చెల్లించాలి

**: సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి :**



జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజాప్రతినిధులు రెవెన్యూ వ్యయసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరానికి రూ: 50,000/ లు నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండలో సీపీఐ ఏ. పి. రైతు సంఘం ల ఆధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంభాలు దగ్గర ప్రధాన రహదారిలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి. గిడ్డయ్య. డి రాజా సాహెబ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కు కర్నూలు జిల్లా రైతాంగం అతలాకుతలం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఏడాది ఖరీప్ సీజన్ లో విస్తారంగా రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పంటలు పండించారని, అయితే దురదృష్టవశాత్తు అధిక వర్షాలు కారణంగా పంటలు చేతికి రాకుండా పూర్తిగా దెబ్బతిన్నాయని, దాంతో రైతులు పూర్తిగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కారణంగా పంట పొలాల్లో నీళ్లు నిలిచిపోవడంతో పంటలు పూర్తిగా కుళ్లి పోయావని, ఏ రైతును కదిలించిన కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. అరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్లపై పరపోసే పరిస్థితి దాపురించిందని తెలిపారు. నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించెంత వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతు సంఘం పత్తికొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి. సురేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల సీపీఐ కార్యదర్శి యు. కారుమంచి, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్. రామాంజనేయులు, తుగ్గలి, మద్దికెర మండలాల సీపీఐ కార్యదర్శు లు సుల్తాన్, నాగరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆర్. గురుదాస్, ఎం. కారన్న, కె. తిమ్మయ్య, ఎన్. కృష్ణయ్య, కె. పెద్ద ఈరన్న, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యాదర్శు లు జె. నెట్టే కంటయ్య, రంగన్న, సీపీఐ మండల సహాయ కార్యాదర్శు లు ఇ. గిడ్డయ్య గౌడ్, జె. కాశిం, రైతు సంఘం పత్తికొండ మండల అధ్యక్ష, కార్యాదర్శు లు పెద్ద ముని, సిద్ద లింగప్ప, రైతు సంఘం మద్ది కెర మండల అధ్యక్షుడు ఎన్. నాగిరెడ్డి, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఎం. కె. సుంకన్న, జి. భాష, వి. రవి కుమార్, శ్రీరాములు, బి. రవి, చిన్న ముని, పెద్దయ్య, మాదన్న, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

## పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 1, ప్రభాతవార్తః**



మండల కే ంద్రమైన కొలిమిగుండ్లలో భర్తకు పెన్షన్లు వస్తు చనిపోయిన వారి భార్యలకు కొత్తపెన్షన్లను మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా బుధవారం పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో శివప్రసాద్‌రెడ్డి, జి నాగేశ్వర్‌రెడ్డి, బొట్టుస్వామి, ప్రసాద్‌శర్మ, మాజీ ఎంపిటిసి శేఖర్, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పొలాల సరిహద్దుల కోసమే రీసర్వే

**కోవెలకుంట్ల, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



పురాతన కాలం నుండి ఉన్న సరిహద్దులు, ఇతర వాటిని వివాదాలు లేకుండా చేయడానికే రీసర్వేను ప్రభుత్వం చేపట్టిందని తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి అన్నారు. బుదవారము కోవెల కుంట్ల మండలంలోని వెలగటూరు గ్రామంలో రీ సర్వేపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ


**చాగలమర్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



కేంద్రరాష్ట్రప్రభుత్వాలు స్వార్థనారి శ్రీశక్తి పరివారం కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు పనిచేస్తున్నాయని టిడిపి నాయకులు ఇండ్లలక్ష్మిరెడ్డి, రమణారెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో శ్రీశక్తి పరివార్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. జిల్లా కన్సల్టెంట్ శివశంకర్ మాట్లాడుతూ నేషనల్ చైల్డ్ డెవపల్‌మెంట్ కాన్సర్‌సర్వేను, పరీక్షలను నిర్వహించి గర్భవతులను పరీక్షించి వ్యాక్సిన్ వేయించామన్నారు. సుమారు70మంది మహిళలకు ఈ కార్యక్రమం ద్వారా వ్యాక్సిన్ అందించామన్నారు. భాగ్యవిస్తరణ అదికారి వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, సిహెచ్ఓమనీషా, ఎఎన్ఎం సుభాషిని, సిబ్బంది, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పింఛన్లు..

**ఆలూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త;**



అర్హులైన ప్రతి పింఛన్ లబ్ధిదారుడి ఇంటి వద్దకే పింఛన్లను అందిస్తున్నామని టీడీపీ మండల కన్వీనర్ టి.తిప్పయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రమైన హొళగుందలోని బీసీ కాలనీ, బుడుగజంగం ఏరియా, బుడబుక్కల కాలనీ తదితర కాలనీల్లో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ టి.తిప్పయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ దసరా కానుకగా ముందుగానే పింఛన్‌దారులకు పింఛన్లను అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లను అందిస్తామన్నారు. దశాబ్దాలుగా ఆలూరును పట్టి పీడిస్తున్న వెనుకబాటుతనపు నిర్మూలన, టీడీపీ పార్టీ పున: వైభవానికి వైకుంఠం దంపతుల సంయుక్త నాయకత్వం సమర్థవంతంగా అభివృద్ధి వైపు అడుగులేస్తుందన్నారు. ఆలూరులో ప్రజలు ఆశించిన మార్పు మొదలవుతుందని, అది వైకుంఠం దంపతుల కార్యదక్షతతోనే సుసాధ్యమవుతుందన్నారు. కూటమి నాయకులు చిదానంద, టీడీపీ బూత్ ఇన్‌చార్జి మల్లికార్జున, వలిబాషా, లక్ష్మన్న జంబయ్య, మంగయ్య, సురేష్ పాల్గొన్నారు.

## కోటపాడులో స్మార్ట్‌రేషన్‌కార్డులు పంపిణి

**కొలిమిగుండ్ల, అక్టోబరు 1, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో బుధవారం టీడీపీ సింగిల్ విండో అధ్యక్షులు శివారెడ్డి మరియు మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్‌రేషన్‌కార్డుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డి ప్రాతకోటలోని ఆలయంలో ప్రత్యేకపూజలు

**పగిడ్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి నూనెపల్లె. హరినాథ్‌రెడ్డి నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఆయన స్వగ్రామమైన తూర్పు ప్రాతకోటకు బుధవారం విచ్చేశారు." కొలిచినవారికి కొంగుబంగారం " శ్రీనాగేశ్వరస్వామి ఆలయం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ హైకోరు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డి, సతీమణి అనితమ్మ, తల్లిదండ్రులు కృష్ణవేణమ్మ, బాలవెంకటరెడ్డి, శ్రీనాగేశ్వర స్వామి వారలకు, విగ్నేశ్వరుడికి, సప్తమాత్రికలకు, అమ్మవారలకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు చిలకల శంకరెడ్డి, పలుచాని మహేశ్వరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డి తూర్పుప్రాతకోటలోని స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తికి పోలీసులు గౌరవ వందనం చేశారు. న్యాయమూర్తికి నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం దసరాశుభాకాంక్షలు తెలియజేస్తూ బొకేను అందజేశారు. రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం వెంట ముచ్చుమర్రి ఎఎస్ఐ కె.శేషయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణి

**మహానంది, అక్టోబరు 1, ప్రభాతవార్తః**



మహానందిలో ఇంటింటికి స్మార్ట్‌రేషన్‌కార్డుల పంపిణి కార్యక్రమంలో కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేస్తు సూపర్ జిఎస్టి సెవింగ్స్ గురించి ప్రజలకు వివరిస్తు ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల మతాలకతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికి అందజేస్తున్నామని అదేవిధంగా క్యూఆర్‌కోడ్ సౌకర్యంతో కూడిన ఈకార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్దిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని తెలిపారు. ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడివో మహబూబ్ దౌలా, నరాల చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు, మండల తెలుగుయువత అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, హరినాథ్, లక్ష్మీనారాయణయాదవ్, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, రమణ, వడ్డె కైలాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5,480 పెన్షన్లు పంపిణీ

**రుద్రవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



మండలంలోని మండలకేంద్రమైన రుద్రవరం, ఆర్.నాగులవరం, నరసాపురం గ్రామ సచివాలయాల్లో బుధవారం ఎంపిడిఓ పెన్షన్లు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 6,161 పెన్షన్లకుగాను 5,840 పెన్షన్లు లబ్దిదారులకు అందించి 94.78 శాతం పంపిణీ చేశారు. నరసాపురం పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఇళ్లవద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలి

**చాగలమర్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్లు వారి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఎంపిడిఓ తాహీరాహుసేన్ సూచించారు. మండలంలోని చిన్నబోధనం, పెద్దబోధనం గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ లబ్దిదారులతో గౌరవంగా వ్యవహరిస్తూ పెన్షన్లను అందజేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు

**కౌతాళం, అక్టోబరు 1, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన కౌతాళంలోని 8వ వార్డులో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ఆదేశాల మేరకు బుధవారం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, బీజేపీ నాయకులు రామచంద్ర పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లను అందిస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏడాదికి కొంత మొత్తాన్ని పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. టీడీపీ అంటేనే అభివృద్ధి అని, అభివృద్ధి అంటేనే టీడీపీ పార్టీ అని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేసి ప్రజలకు అందించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సర్వేయర్ ఖాదర్‌బాషా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలి

**నంద్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి :**




వృద్ధులు ఇంట్లో వాళ్లకు మార్గదర్శకులని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కుటుంబసభ్యుల బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయం సిబ్బందితో కలిసి నంద్యాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వెంకటరమణ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు ఎక్కువశాతం రక్తపోటు, మధుమేహం, హృదయసంబంధ, కాలేయ సంబంధ, మూత్ర సంబంధ వ్యాధులు, సమస్యలతో బాధపడుతుంటారన్నారు. కొందరు కుటుంబసభ్యుల ద్వారా మానసిక ఆందోళనలకు గురవుతుంటారని, మతిమరుపుతో వారి మాటలు, ప్రవర్తనలో మార్పులు వస్తాయని, పక్షవాతం, మెదడు సంబంధ నరాల బలహీనత, విపరీతైన ఒళ్లు నొప్పులతో బాధపడుతుంటారని, ఈ సమస్యతో స్వతహాగా వారిపనులు వారు చేసుకోలేక, స్వంతంగా ఆహారం తినలేక, బాత్రూంలకు నడవలేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతారని, ఇంట్లో కుటుంబసభ్యులు, మనుమళ్లు, మనుమరాళ్లు, వయో వృద్ధులతో సరిగా మాట్లాడకపోవడం వలన మానసికంగా కృంగుబాటుకు గురవుతారన్నారు. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులందరు వయోవృద్ధులకు అండగా ఉండాలన్నారు. వారితో రోజు మాట్లాడటం, వారి అవసరాలు గురించి విచారించి తీర్చడం వలన వారు సంతోషంగా, ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. సిబ్బంది డిప్యూటీ డెమో రవీంద్రనాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గుర్రప్ప, లక్ష్మీనారాయణ, హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారి శివరాం, నరసప, జగదీష్, హరినాథ్‌రెడ్డి, గఫార్, వంశీ, సంటెన్నలు పాల్గొన్నారు.

## మిలిట్రీలో హవల్దార్‌గా పనిచేస్తున్న తిక్కస్వామి మృతి

**- పగిడ్యాల కుంటవీదిలో అలుముకున్న విషాదం - కన్నీరుమున్నీరైన తిక్కస్వామి కుటుంబసభ్యులు**

**పగిడ్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండల నివాసి మిలిట్రీలో హవల్దార్‌గా పనిచేస్తున్న బడికెల తిక్కస్వామి (36) గుండెపోటుతో బుధవారం తెల్లవారుఝామున మృతి చెందారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో పగిడ్యాల కుంటవీధిలో విషాదచాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు బందుమిత్రులు, స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. జమ్మూకాశ్మీర్‌లో బడికెల తిక్కస్వామి మిలిట్రీలో హవల్దార్‌గా పనిచేస్తున్నారు. వాతావరణం బాగాలేకపోవడంతో పాటు పసిరీకలతో అనారోగ్యానికి గురికావడంతో తిక్కస్వామిని చికిత్స నిమిత్తం జమ్ముకాశ్మీర్ నుండి ఢిల్లీకి తరలించారు. ఢిల్లీలోని ఆర్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటు రావడంతో బడికెల తిక్కస్వామి మృతి చెందారు. జమ్ముకాశ్మీర్‌లో పనిచేస్తూ తిక్కస్వామి దేశరక్షణ కోసం మరణించిన దేశభక్తుడని, చిన్ననాటి స్నేహితులు జగదీశ్వరెడ్డి, గుంపుల శ్రీనివాసులు, మధునాయుడు, ఎపిఎస్‌పి శ్రీనివాసులు తదితరులు తెలిపారు. ఢిల్లీ నుండి తిక్కస్వామి భౌతికకాయం గురువారం తెల్లవారుఝామున పగిడ్యాలకు చేరుతుందనీ, వచ్చిన అనంతరం దహన సంస్కారాలు నిర్వహిస్తామనీ ఆయన సోదరులు తిక్కన్న, శెట్లిమాన్ మదు బుధవారం రాత్రి తెలిపారు.

## బేస్తా కార్పొరేషన్ డైరెక్టర్‌గా రామంజి.

**ఆదోని, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



బెస్త రామాంజనేయులు సర్వ సాధారణ కుటుంబం నుండి రాజకీయ ఓనమాల కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వస్తున్న మీకోసం పాదయాత్ర లో ఆకర్షితులై ఆయనతో కలిసి నడుస్తూ టీడీపీ అనుబంధ విద్యార్థి విభాగం తెలుగు విద్యార్థి గా ఆనాడు మొదలెట్టిన ప్రస్థానం తో నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి అంచెలంచెలుగా ఎదిగి గత వైకాపా పాలన లో విద్యార్థి సమస్యల పై పోరాడిన తీరు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టిలో పడి కర్నూలు జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎయిడెడ్ విద్యా సంస్థలు నిర్వీర్యం చెయ్యకుండా అడ్డుకున్న తీరు అమోఘం అలానే రాష్ట్ర స్థాయిలో అనేక సంచలమైన కార్యక్రమాలు చేసి అధిష్టానం దృష్టిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న రామాంజనేయులు నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవి పొందడం విద్యార్థి లోకానికి ఎంతో సంతోషాన్నిచ్చింది..రాజకీయాలుకు దూరంగా ఉంటున్న యువత రామాంజనేయులు ను స్ఫూర్తి గా తీసుకుని యువత రాజకీయాలు వైపు మొగ్గ చూపితే దేశపు రూపు రేఖలు మారడం ఖాయం.

## విద్యార్థులకు వృతివిద్య నైపుణ్యంలో శిక్షణా

**వెలుగోడు, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



విద్యార్థులకు చదువుతో పాటు వృతిపరమైన విద్య యందు నైపుణ్యాలపై శిక్షణ భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్ ప్రధానోపాధ్యాయులు మాలిక్ ఖాన్, మొహిద్దీన్, రామకృష్ణ వొకేషన్ ట్రైనర్లు వెంకటేశ్వర్లు, సునీల్‌లు అన్నారు. బుధవారం ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ దసర పండగ సెలవుల్లో పాఠశాల యందు పదవ తరగతి చదువుచునన విద్యార్థులు 10 రోజుల పాటు సమగ్ర శిక్ష స్కిల్ డెవలప్మెంట్ అద్వర్యంలో లక్ష్మీ కంప్యూటర్స్ యందు శిక్షణ తరగతలు నిర్వహించడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్యార్థులు పదవ తరగతి తరువాత వృతి పరమైన కోర్సు లు ఎలక్ట్రానిక్స్, ఐటీ రంగాలలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటే నిజ జీవిత పరిస్థితులకు అవగాహన చేసుకోవడం జరుగుతుందన్నారు.

## సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై రైతులకు అవగాహన

**ఆత్మకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జిఎస్‌టి తగ్గింపు పై రైతులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి చైర్మన్ షాబుద్దిన్ హజరైయ్యారు. మాట్లాడుతూ రైతులకి జిఎస్టీ తగ్గింపు గురించి వివరించారు. రైతులు ఉపయోగించే సూక్ష్మపోషకాలు జీవ, వేప సంబందిత పురుగు మందులు, ట్రాక్టర్లు, యంత్ర పరికరాలపై 12, 18 శాతం నుంచి 5శాతానికి తగ్గింపు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ పరికరాలతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఏఈఓ లతమ్మ, రాజశేఖర్, సతీష్, ఎంపీఈఓలు ముర్తుజావలి, వాజిత్, రైతులు బైరాపురం మహెబూబ్‌బాష పాల్గొన్నారు.

## మధ్యాహ్నం 3గంటలకే..

**: పలు కార్యాలయాలు కుర్చీలు ఖాళీ దర్శనం**

**వెలుగోడు, అక్టోబరు 1, ప్రభాతవార్త :**

వెలుగోడు కేంద్రమైన పలు కార్యాలయాలల్లో అధికారులు మధ్యాహ్నం 3గంటలకే వారి కుర్చీలు ఖాళీ దర్శనం బుధవారం చోటు చేసుకుంది. బుధవారం పట్టణంలో పలు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని ముందే వెళ్ళిపోయారో లేక గురువారం దసర పండగ పురస్కరించుకొని పనులను 3గంటలకే పరిమితం చేశారో ప్రజలకు తెలియక కార్యాలయలకు వెళ్ళి వెను తిరగాల్సి వచ్చిందని ప్రజలు వాపోయారు. ఇప్పటికైన సంబందిత అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి

**: ఈ సందర్భంగా విజయదశమి పద సంచలన్**

**శ్రీశైలం, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



శ్రీశైలం ప్రభుత్వ హైస్కూల్ వద్ద ఆర్ఎస్ఎస్ ప్రముఖులతో భారీ బహిరంగ సభ సభలో పాల్గొన్న శ్రీశైలం, సుండిపెంట, లింగాల గట్టు స్వయం సేవకులు 500 మంది స్వయం సేవకులతో 45 నిమిషాల పదసంచలన్ నిర్వహించిన స్వయం సేవకులు గణవేష్ ధరించి హై స్కూల్ నుండి నంది సర్కిల్, గంగాధర మండపం తిరిగి గ్రౌండ్ వరకు కవాతు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**గోనెగండ్ల, అక్టోబరు 1, ప్రభాతవార్త :**



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామం లో వృద్ధులకు మరో వితంతువులకు పెంక్షన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కే రామకృష్ణ పాలొగొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేదల బతుకులు వెలుగులు నింపిన ప్రభుత్వం పథకం ఎన్టీఆర్ భరోసా తోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి తో రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి సాధ్యమని సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గాజులదిన్నె మాజీ సర్పంచులు సంజన్న యాకోబు ఉపసర్పంచ్ రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

## కురుకుంద గ్రామంలో రీ సర్వే గ్రామ సభ

**: తహశీల్దార్ రత్నరాధిక**

**ఆత్మకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**

రీ సర్వేలో భాగంగా అక్టోబర్ 3వతేది నుంచి కురుకుంద గ్రామంలో రీ సర్వే జరుగుచున్నదని మండల తహశీల్దార్ రత్నరాధిక అన్నారు. బుధవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో రీ సర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రీ సర్వే జరుగుతుందని, సర్వే నోటీష్ అందిన ప్రతి రైతు మీకు తెలిపిన తేదిన సర్వేనకు హారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్, మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్, గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ సర్వేయర్, నాయకులు, ప్రజలు పాల్గోన్నారు.

## జిఎస్టి తగ్గింపు పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్**

**చిప్పగిరి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**



జీఎస్టీ మార్పులతో పేదలకు కలిగే ప్రయోజనాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో పలువురు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిఎస్టి పాంప్లెట్స్ పత్రికలను మెడికల్ షాపులలో మరియు జనరల్ స్టోర్, కిరాణా షాపుల యందు పంపిణీ చేశారు. జిఎస్టి వల్ల కలిగే ప్రయోజనాలపై షాపులలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. పింఛన్లు పంపిణీ దాదాపు ఈ రోజున 95 పూర్తయిందని ఎంపీడీవో తెలిపారు. పరిపాలనాధికారి శ్రీనివాసులు ఆస్పిరేషనల్ అధికారి నరసింహులు పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనకు ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారిక షెడ్యూల్ విడుదల కాలేదని, అయితే ప్రాథమిక సమాచారం అందిన దశలోనే ఏర్పాట్లను ప్రారంభించాలని సూచించారు. నగరంలో సుమారు నాలుగు వేల మంది పాల్గొనే సమావేశం, రోడ్ షో నిర్వహించే అవకాశం ఉన్నందున వేదిక, వాహనాల పార్కింగ్, హెలిపాడ్ నిర్మాణాలపై ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఆర్ బి ఇంజినీర్లతో చర్చించారు. నగరంలో సుందరీకరణ, పారిశుధ్యం, రోడ్ల



మరమ్మతులు తక్షణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథకు సూచించారు. హెలిపాడ్ నిర్మాణంపై ఆర్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డితో చర్చించారు. రోడ్ షో, పార్కింగ్ వంటి అంశాల్లో రెవెన్యూ, పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్వో వెంకట నారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడీ చిరంజీవి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, డీఎస్పీ బాబూ ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి


**- గురువారం అర్ధరాత్రి బన్ని జైత్రయాత్ర : ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్**



**ఆలూరు, అక్టోబర్01, ప్రభాతవార్త;** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నిశాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టును సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సందర్శించారు. బన్ని ఉత్సవాల ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. సుమారు 800 అడుగుల ఎత్తులో ఉన్న గిరిపైకి ఎక్కి పరిశీలించారు. గురువారం అర్ధరాత్రి జరిగే శ్రీ మాల మల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవాలను తిలకించేందుకు అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. వచ్చిన భక్తాదులకు నిరంతరంగా విద్యుత్, తాగునీరు, వైద్య సిబ్బంది, శానిటేషన్, అన్ని ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దేవరగట్టులో వచ్చే భక్తాదులు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిని గుర్తించేందుకు డ్రోన్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఒక్కరూ భక్తిశ్రద్ధలతో దేవరగట్టు బన్ని ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈయన వెంట పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్, డీఎల్‌పీవో తిమ్మక్క, హొళగుంద తహసీల్దార్ నిజాముద్దీన్, విద్యుత్‌శాఖ ఏడీఈ సంతోష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌లీలా, పీఆర్ జేఈ యమునప్ప, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ ఇద్దరుమృతి

**: మద్యం మత్తులో లారీని నడిపిన డ్రైవరు**
**: నలుగురికి తీవ్రగాయలు**



**నంద్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి**
రైతునగరు వద్ద హైవే బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి 10.50 నిమిసాలకు ఘోరరోడ్డు ప్రమాదము జరిగింది.ఈప్రమాదములో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మంగలవారము రాత్రి 10గంటు దాటిన పిదప నూనెపల్లే నుండ కానాలకు 7మంది ప్యాసింజరును అటో ఎక్కించుకుని వస్తుండగా హైవే బ్రిడ్జి దాటిన పిదప వెనుక వైపు నుండి లారీవేగముగా వచ్చి డీకొట్టిందని అటోఉన్న వ్యక్తులు అంటున్నారు ఈప్రమాదములో అటోలో ఉన్న కానాల గ్రామానిక చెందిన ఈశ్వరు , అలాగే చాకరాజువేములగ్రామానికి చెందిని కరిముల్లా అనే ఇద్దరు అక్కడిక్కడే మీతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడముతో 108 అంబులెన్సులో ప్రభుత్వం అసుపత్రికి పంపించి చికిత్సఅందిస్తున్నారు.అయితే లారీని నడిపే డ్రైవరుమద్యం మత్తులో లారీని నడిపినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అటో డీకొట్టి అతివేగము వెళ్లుతు అవతల ఉన్న జనం మీదికి లారీని నడుప బోయినట్లు తెలుస్తోంది.నంద్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**ఉయ్యాలవాడ, అక్టోబరు 1, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్నటువంటి కొండుపల్లి గ్రామంలో మంగళవారం ఇంట్లో ఏవరు లేని సమయంలో పురుగుల మందు తాగి సిద్దంరెడ్డి నారాయణమ్మ (55) అనే మహిళ మృతిచెందినట్లు ఉయ్యాలవాడ మండల ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండుపల్లి గ్రామానికి చెందిన సిద్దంరెడ్డి శివశంకర్‌రెడ్డి ఆడపిల్లల బంగారు తాకట్టుపెట్టి అప్పులు చేశాడని మనస్థాపానికి గురై మంగళవారం ఇంట్లో ఇంట్లో ఏవరులేని సమయం చూసుకొని పురుగులమందు తాగి సిద్దంరెడ్డి నారాయణమ్మ ఆత్మహత్యకు పాల్పడింది. కొంతసమయం తరువాత స్థానికులు కుటుంబ సభ్యులు గమనించి ఆమె నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతిచెందారు. భర్త శివశంకర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ ప్రతాపరెడ్డి తెలిపారు.

## పింఛన్ కోసం వెళ్తు ప్రమాదంలో మహిళా మృతి..

**కోసిగి, అక్టోబరు 1, ప్రభాతవార్తః**



వితంతు పింఛన్ కోసం వెళ్తు రోడ్డు ప్రమాదానికి గురై రాజోలి లక్ష్మి(35) అనే మహిళ మృతి చెందిన సంఘటన కోసిగిలో చోటు చేసుకుంది..కోసిగి గ్రామానికి చెందిన రాజోలి లక్ష్మిని కందుకూరు గ్రామానికి చెందిన రామమూర్తి అనే వ్యక్తితో గత 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.. వీరికి ఒక మగ పిల్లవాడు కలిగాడు.. కాగా తన భర్త గత 13 ఏళ్ల క్రితం రైలు ప్రమాదంలో మృతి చెందడంతో ఈమెకు వితంతు పింఛన్ వస్తుండేది.. అయితే భర్త మృతి చెందడంతో అప్పటి నుండి ఈమె కోసిగిలోని తన తల్లి పెండెకంటి చిన్న ఈరమ్మ ఇంట్లోనే ఉంటుంది.. ప్రతి నెల 1వ తేదిన కందుకూరు గ్రామానికి వెళ్లి వితంతు పింఛన్ తెచ్చుకునేది.. ఈ క్రమంలోనే బుధవారం అక్టోబరు 1వ కావడంతో తాను పింఛన్ తీసుకునేందుకు తన కుమారుడు చరణ్‌తో కలసి ద్విచక్ర వాహనంతో బయలు దేరి వెళ్లింది.. కాగా బుధవారం ఉదయం కోసిగి నుండి కందుకూరుకు వెళ్లుతున్న సమయంలో కోసిగి ఊరు బయట వెళ్తుండగా ఆటో ట్రాలీ ఆటో ఈ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.. దీంతో బైక్‌పై ఉన్న రాజోలి లక్ష్మి రోడ్డుపై కిందికి బలంగా పడింది.. రక్త గాయాలతో ఉన్న రాజోలి లక్ష్మిని వెంటనే కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.. అక్కడ ప్రధమ చికిత్స చేసి అంబులెన్సులో ఆదోనికి తీసుకెళు ్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.. అయితే మరుసటి రోజు దసరా పండుగ కావడంతో ఇలా ఈమె మృతి చెందిన సంఘటనను జీర్ణించుకోలేక మృతురాలి బంధువులు బోరునా విలపించారు..

## పెన్షన్ల పంపిణి తనిఖీ

**మహానంది, అక్టోబరు 1, ప్రభాతవార్తః**



మహానంది మండలంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైవి శ్రీదర్‌రెడ్డి అకస్మికంగా తనిఖీచేశారు. పెన్షన్ల పంపిణి ఏవిధంగా జరుగుతుం, పెన్షన్ల పంపిణి మీద లబ్దిదారుల యొక్క అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. అందాల్సిన పెన్షన్ మొత్తం అందుతుందా లేదా అన్న విషయాలను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వికలాంగుల పెన్షన్ పల్లె లక్ష్మీదేవి మరియు మంచం మీద నుండి లేవలేని బోయ వుశేనమ్మ, తలారి లక్ష్మీదేవి, సుబ్బమ్మలకు ప్రాజెక్టు డైరెక్టర్ చేతులమీదుగా పెన్షన్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్‌రెడ్డి, జిల్లా అఫీస్ అడ్మిన్ బోస్‌రెడ్డి, జిల్లా పెన్షన్ల అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష్యసాదింపు చర్యలకు పాల్పడుతున్న.. ఏఅధికారిని వదలం

**కోవెలకుంట్ల, అక్టోబరు 1,ప్రభాతవార్త** అదికారము లేదని వైసిపి పార్టి కార్యకర్తలను వేదిస్తు కక్ష్యసాదింపు చర్యలుకు పాల్పడుతున్న ఏ ఒక్క అదికారిని వదలమని మాజీ యంయల్ఎ కాటసాని. రామిరెడ్డి బనగానపల్లె నియోజక వర్గం వైసిపి పార్టి పరిశీలకుడు భూమాకిశోరురెడ్డి అన్నారు. బుదవారము సాయంత్రము కోవెలకుంట్ల పట్టణంలో మండల పార్టి అద్యక్షులు బివినాగార్జునరెడ్డి అద్యక్షతన వైసిపి పార్టి కార్యకర్తల సమీక్ష సమావేశముయ నిర్వహించారు ఈసమావేశమునకు పార్టి పరిశీలకుడు భూమా కిశోరురెడ్డి పార్టిరాష్ట్ర కార్యదర్శులె కర్రహర్శవర్దనరెడ్డి, అంబటిరవికుమారరెడ్డి జిల్లా వైసిపి పార్టి ప్రచార కార్యదర్శిసిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి వైసిపి పార్టి




పంచియితీరాజ్ విభాగ అద్యక్షులు చిక్కెపల్లె ప్రసాదరెడ్డి భీమిరెడ్డిప్రతాపరెడ్డి దిల్కుభాష, చిక్కెపల్లె రామకృష్ణారెడ్డి యల్‌వి సుదాకరరెడ్డిలుఅక్బరుబాషలు పాల్గొన్నారు.ఈసందర్బముగా మాజీ యంయల్ఎ కాటసాని మాట్లాడుతూ పార్టి కోసం కష్టపడే వారికి పదవులు వస్తాయని చెప్పారు. త్వరలో మండల అనుబంద విభాగం కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అయితే అందరూ మనవాళ్లె అని మోస పోయామన్నారు. అలాంటి తప్పులు ఇక జరుగవని చెప్పారు. పచ్చకూటమి నాయకుల దౌర్జన్యాలను డిజిటలన బుక్‌లో నమోదు చేయండి అని పిలుపునిచ్చారు. అదికారములోకి వచ్చిన తరువాత జగన్ 2.0రుచి చూస్తారని చెప్పారు. మళ్లీ మన కర్యాకర్తల పై కక్ష సాదింపు చర్య చేయాలంటే తరాలు గుర్తుండాలన్నారు. కక్ష్యసాదింపుచర్యలకు వత్తాసు పలుకుతున్న ఏ ఒక్క అదికారిని విడిచిపెట్టే ప్రసక్తి లేదన్నారు. గ్రామాల్లో తిరిగి పార్టిని బలోపేతము చేయాలని కోరారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్-ఏపిలో డబుల్ బెనిఫిట్స్-ఎమ్మెల్యే గిత్తా

**నందికొట్కూరు,అక్టోబర్ 1,ప్రభాతవార్త:** డబుల్ ఇంజిన్ సర్కార్ వలన అభివృద్ధి సంక్షేమమం పరుగెడుతున్నాయని అందుకు ఉదాహరణ మన రాష్ట్రంలో బెనిఫిట్స్ ప్రజలందరూ పొందుతున్నారని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని రబ్బానీ కాంప్లెక్స్ నందు వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12శాతం నుండి 5శాతానికి తగ్గింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఏన్డీఎ ప్రభుత్వంలో తగ్గిన జీఎస్టీ గురించి ఎమ్మెల్యే ప్రజకు వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజలు పొందుతున్న సూపర్ సిక్స్ బెనిఫిట్స్‌ని పొందుతున్నారన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదని, ఈ రెండు కూడా పేద మధ్య తరగతి వర్గాల వారికి ఏన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్‌గా ప్రకటించిందజ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ అద్భుతంగా నిర్వహించి విజయవంతంతో నియామక పత్రాలను అంధించిన



విషయం ప్రజలు చూశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్ ప్రకటించిన జీఎస్టీ విధానం ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదాయం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని పలు దుకాణాలను సంధర్శించి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ గురించి వివరించి ప్రజలకు సహకరించాలని దుకాణాల యజమానులకు తెలిపారు. నేటి నుండి 15 రోజుల పాటు జీఎస్టీ గురించి క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంధ్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు భాస్కర్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, స్తానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత..

**- ఎన్టీయార్ పింఛన్ భరోసాలో ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..**
**- సూపర్ జీఎస్టీ పై అధికారులతో ర్యాలీ..**

**నేలకోసిగి/వందగల్లు(కోసిగి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలను తీసుకుని 30 ఏళ్లు అవుతున్న సందర్భాన్ని చూస్తే సంపద సృష్టి, సంస్కరణలు, అభివృద్ధి, పాలనపై ఆత్మవిశ్వాసం ముఖ్యంగా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నల్లగౌన్ రాఘవేంద్రరెడ్డి అన్నారు..బుధవారం కోసిగి మండల పరిధిలోని నేలకోసిగి, వందగల్లు గ్రామాలలో పర్యటించారు.. ఈ సందర్భంగా వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఎన్టీయార్ భరోసా పెన్షన్‌లను అందించారు..ఈ కార్యక్రమాన్ని ఉద్ధేశించి ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు.. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ



ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న లక్ష్యంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందన్నారు.. రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లబ్ది అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు..దేశంలోనే డ్వాక్రా సంఘాలను ప్రారంభించిన తొలి సీఎం చంద్రబాబు అని మహిళలందరూ చాలా గర్వంగా చెబుతున్నారన్నారు. .ఒక పింఛన్ల విషయానికొస్తే ఒకే సంతకంతో రూ.3వేల ఉన్న ఫించన్‌ను 4వేలు, దివ్యాంగులకు రెట్టింపు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు..అనంతరం వందగల్లు గ్రామంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్‌స అనే కార్యక్రమంలో పాల్గొని చిన్న, సన్నకారు రైతులకు డ్రిప్పు, స్ప్రింకర్లపై జీఎస్టీ తగ్గించి సూపర్ గిఫ్ట్ ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు ఇచ్చిందన్నారు..అనంతరం ఎంపీడీవో ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.. ఆ తరువాత వందగల్లు గ్రామంలో మధ్యలో నిలిచిపోయిన జెడ్‌పి హైస్కూల్ భవనాన్ని పరిశీలించారు..ఇందుకు సంబందించి సంబందిత అధికారులతో మాట్లాడి త్వరలోని భవనాన్ని పూర్తి చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వరప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, తోవి రామకృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, తాయన్న, అరివిల్లు వీరేష్, ఖాజా, జనసేన వీరారెడ్డి, చికెన్‌గౌస్, వందగల్లు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

# ఇచ్చిన హామిలను నేరవేర్చి సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**పాములపాడు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్తః** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను తూచతప్పకుండా అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అదిస్తున్న దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పాములపాడు మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పెన్షన్ల పంపిణి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణి చేశారు. ఈసందర భ్ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.4 వేలు పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు, మెగా డిఎస్సీ అమలు చేసి ప్రజల్లో ముఖ్యమంత్రి సంతోషాన్ని నింపారన్నారు. గ్రామానికి చెందిన చెల్లె మాధురి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.93,



964ల చెక్కను అందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అనారోగ్యంతో ఇబ్బందులు పడేకుటుంబాలకు సహాయాన్ని అందజేసి ముఖ్యమంత్రి కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. స్మార్ట్ రేషన్‌కార్డుల వల్ల రాష్ట్రంలో అక్రమాలకు తావులేకుండా ఉంటుందన్నారు. 2006లో రేషన్‌కార్డులు మొట్టమొదటగా ఇచ్చారని అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి సవరణ జరగలేదని స్మార్ట్ కార్డుల వల్ల ఉద్యోగులకు రేషన్‌కార్డులు ఉన్నట్లయితే తొలగించడం జరుగుతుందని దీనిలో అవినీతికి అస్కారం ఉండదన్నారు. సా మ్రర్ట్‌కార్డు క్యూఆర్‌కోడ్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు బయటపడతాయన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, మండలాల కన్వీనర్లు సురేంద్రనాథ్‌రెడ్డి, లింగస్వామి గౌడ్, టిడిపి మండల నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ రాయపాటి గోవింద్, నాయకులు శివశంకర్‌స్వామి, టేకూరి నాగేశ్వర్‌రావు, స్వాములు, రామకృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, వరప్రసాద్ రావు, రాముచౌదరి, రాముడు, భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, నబి రసూల్, ప్రసాద్, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలందరు సుఖసంతోషలతో ఉండాలి

**: ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ**

**ఆత్మకూరు,అక్టోబర్01, ప్రభాతవార్త:** ప్రజలందరు సుఖ సంతోషలతో ఉండాలని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము అన్నారు. బుధవారం పట్టణంలోని ఆత్మకూరు పోలీసు స్టేషన్ నందు ఆయుద పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ ఆదేశాల మేరకు విజయదశమి పండుగ సందర్భంగా ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలందరు సుఖసంతోషలతో ఉండాలని ఆయుద పూజ చేయడం జరిగిందన్నారు. విజయదశమి పండుగ బాగా చేసుకోవాలని, ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ముఖ్యమంత్రి ఏనిర్ణయం తీసుకున్న చారిత్రాత్మకమే



**నంద్యాల,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి**
మన రాష్ట్రముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్న అది చారిత్రాత్మకమేనని న్యాయం. ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు.బుదవారముచ యన్‌టీఆర్ భరోసా పింఛనులను లబ్దిదారుకు అయన పంపినీ చేశారు. ఈ పింఛనుల పట్టణంలోని 19 వార్డులో పొన్నాపురము కాలనీ ఇంటింటికి వెళ్లి అందించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఏ నిర్ణయం తీసుకున్న అనిర్ణయం వెనుక చారిత్రత్మాకము ఉంటుందని చెప్పారు. అందులో బాగంగా రూ 200 ఉన్న పింఛనులను రూ 1000 చేశారని అనంతరము రూ 1000ని రూ 2000 చేశారని చెప్పారు.ఇది ఎంతో గొప్ప చారిత్రాత్మకమన్నారు. అయితే అదే వైసిపి ప్రభుత్వం రూ2000లను రూ 3000 వేలు చేయడానికి 5సంవత్సరాలు నానుపుతూ చేశారని అరోపించారు.సంవత్సరాలనికి రూ 250 పెంచుతు పింఛనుల దారులకు నమ్మక ద్రోహము చేసిందని విమర్శించారు. మాప్రభుత్వం ఇచ్చిన మామీ మేరకు రూ 3000ను ఒకే సమయంలో రూ 4000లు పెంచారని చెప్పారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరో 3000లను కలిపి ఒకే సారి రూ 7000 అదించిన ఘనత మాదే అన్నారు.మా ముఖ్యమంత్రి వృద్దులకళ్లలో అనందము చూడటానికే ఈచారిత్రాత్మక నిర్ణయ తీసుకున్నారని చెప్పారు. 1 తేది అదివారము అయితే 31వ తేదినే పింఛనులు ఇస్తున్నామని చెప్పారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి



**ఆలూరు, అక్టోబర్01, ప్రభాతవార్త;**
ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌లు బుధవారం కర్నూలులో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీకి శాలువా వేసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం నెలకొన్న ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు విభాగం చేస్తున్న కృషిని వైకుంఠం జ్యోతి అభినందించారు.

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**- రైతులను ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటాం**
**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**



**దేవనకొండ, అక్టోబరు01, ప్రభాతవార్త;**
అధిక వర్షాల వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి విమర్శించారు. అధిక వర్షాల వల్ల మండలంలోని అలారుదిన్నె సమీపంలో దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల వేలాది ఎకరాల్లో పంటలు మునిగి రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందన్నారు. అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి అల్లాడిపోతుంటే సీఎం చంద్రబాబునాయుడికి రైతులపై ఏమాత్రం కనికరం చూపక పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పత్తికి ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పత్తి, మిరప, ఉల్లి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోకపోతే మండలంలోని రైతులతో కలిసి పెద్ద ఎత్తున దేవనకొండ క్రాస్ రోడ్డు దగ్గర ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హంపిరెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ మల్లయ్య, ప్రతాప్, రామాంజనేయులు, మల్లికార్జునరెడ్డి, అంజి, రాజశేఖర్, పరమేష్, లక్ష్మీనారాయణ, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.